## గణేష్ నిమజ్జన శోభాయాత్రలో పాల్గొన్న నాయకులు



పటాన్చెరు: (శుభోదయం న్యూస్)బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని ఆరో వార్డు బాలాజీ నగర్ లో స్థానిక సీనియర్ నాయకులు గుండ్ల మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణేష్ నిమజ్జన శోభాయాత్రలో కాంగ్రెస్ నాయకులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్ చైర్మన్



అనిల్ కుమార్ రెడ్డి యువజన నాయకులు ప్రవీణ్ రెడ్డి'లు గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గణపతి లడ్డును భక్తుడికి అందజేశారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు అనిల్ రెడ్డి ని ప్రవీణ్ రెడ్డి లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. మరియు స్థానిక నాయకులను కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. అనంతరం గణపతిని స్థానిక చెరువులో నిమజ్జనం చేశారు. ఈ కార్యక్రమంలో గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు, యువకులు, భక్తులు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కారేక్రమం



లింగంపేట్(శుభోదయం న్యూస్ ):-మండలం భవాని పేట గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో వినాయక చవితి నవరాత్రులను పురస్కరించుకొని ఆదివారం భవానిపేట గ్రామంలో అన్నదాన కార్యక్రమం అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ప్రతి ఏటా నిర్వహించే అన్నదానం కార్యక్రమం లో ప్రతి ఒక్కరు పాల్గొని ఆ విగ్నేశ్వరుని ఆశీస్సులు అందుకోవాలని అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘ%శీ% అధ్యక్షుడు పోతరాజు రాజు,ఉపాధ్యక్షుడు నాగ్లూరి చింటూ, కోశాధికారి నాగ్లూరి కిషన్, డివిజన్ ప్రధాన కార్యదర్శి మల్కాపురం జీవన్, మరియు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## బీరంగూడ మంజీరా నగర్ లో మహా అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎడ్ల రమేష్



పటాన్చెరు: (శుభోదయం న్యూస్)పటాన్చెరువు నియోజకవర్గం అమీన్పూర్ మున్సిపాలిటీ పరిధిలో గల బీరంగూడ మంజీరా నగర్ కాలనీలో వినాయకుని మండపం వద్ద మహానదన కార్యక్రమం నిర్వహించడం



జరిగింది, ఈ కార్యక్రమంలో కాలనీ కమిటీ సభ్యులతో ఎడ్ల రమేష్ బృందం మరియు అధిక సంఖ్యలో భక్తులు విచ్చేసి ఈ అన్నదాన కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపిన ఎడ్ల రమేష్. కాలనీ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ఎడ్ల రమేష్ అన్నగారు ఎల్లప్పుడు మాకు తన వంతు సహాయం అందిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తులసి దాసుని మర్యాదపూర్వకముగా కలిసిన మెదక్ ఎంపీ రఘునందన్ రావు



పటాన్చెరు: (శుభోదయం న్యూస్) : మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు ఆదివారం పటాన్ చెరువు పట్టణ అధ్యక్షుడు నాగసాని నరేష్ కుమార్ ముదిరాజ్ ఇంటికి విచ్చేసి వారి తండ్రి పూర్వ భాజపా సీనియర్ నాయకులు నాగసాని తులసి దాస్ ని మర్యాదపూర్వకంగా కలిసి, అదేవిధంగా తెలంగాణ ఉద్యమంలో తన అడుగుజాడ్డల్లో నడిచి ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం పోరాటం చేసిన ఉద్యమకారుడు తన శిష్యుడు న్యాయవాది నాగసాని నవీన్ రాజ్ ముదిరాజ్ తో కుటుంబ విషయాలను చర్చించడం జరిగింది.అనంతరం ఎం పి రఘునందన్ రావు తులసి దాస్ పరస్పరం శాలువాలతో సత్కరించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంజనీర్స్ డే మోక్షగుండం విశ్వేశ్వరయ్య గారి జయంతి ఉత్సవాలు



పటాన్చెరు: (శుభోదయం న్యూస్) భారతదేశ గర్వించదగ్గ గొప్ప ఇంజనీర్ భారతరత్న అవార్డు గ్రహీత విశ్వేశ్వరయ్య గారి జయంతి సందర్భంగా బిహెచ్ఎల్ ఎగ్జిక్యూటివ్ అసోసియేషన్ ఆఫీసులో బి ఎం ఎస్ నాయకులు రాజ్ కుమార్ ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సి అంజి రెడ్డి మరియు సంగారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి సమక్షంలో బిహెచ్ఇఎల్ ఇంజనీర్స్ అందరిని సత్కరిస్తూ సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రాములు యాదవ్, మల్లేష్ ముదిరాజ్, లక్ష్మణ్ గౌడ్, కనకరాజు, రజిని, శరత్, శ్రీలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా నూతన టీపీసీసీ అధ్యక్షుడి ప్రమాణస్వీకరోత్సవం



ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జ్ దీపా దాస్ మున్షీ, సెక్రటరీల తో కలిసి పాల్గొన్న నీలం మధు ముదిరాజ్

పటాన్చెరు, (శుభోదయం న్యూస్): నూతన టీపిసిసి అధ్యక్షుడు మహేష్ గౌడ్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని మెదక్ పార్లమెంటు కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ అన్నారు.నూతన టీపీసీసీ రథసారథిగా బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ పదవి బాధ్యతలు స్వీకరిస్తున్న సందర్భంగా అసెంబ్లీ గన్ పార్క్ నుండి గాంధీభవన్ వరకు జరిగిన ర్యాలీలో గన్ పార్క్ వద్ద ఆయనను కలిసి



శుభాకాంక్షలు తెలిపి ర్యాలీ లో పాల్గొన్న నీలం మధు ముదిరాజ్.ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ బీసీ బిడ్డకు పెద్ద పీట వేస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా నాయకత్వ బాధ్యతలు అప్పగించిన కాంగ్రెస్ పార్టీ అధినాయకత్వానికి రుణపడి ఉంటామన్నారు. అన్ని వర్గాలకు సమ ప్రాధాన్యతనిస్తూ ఓట్లతోపాటు రాజకీయ అధికారం సైతం అప్పగిస్తూ అన్ని వర్గాలను ప్రోత్సహిస్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అన్నారు. ఒకవైపు బీసీలకు రాజకీయ అవకాశాలు మరింతగా పెంపొందించేందుకు బీసీ కుల గణన ను త్వరలో ప్రారంభించబోతున్నట్లు తెలిపారు. బీసీ బిడ్డకు పిసిసి రథసారథిగా అవకాశం కల్పించేలా ప్రోత్సహించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు కాంగ్రెస్ మంత్రులకు ముఖ్య నాయకులకు బీసీ కులాల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు, ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ కార్పొరేషన్ చైర్మన్ శివసేన రెడ్డి, హైదరాబాద్ సెంట్రల్ డీసీసీ అధ్యక్షులు రోహిన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## టి.పిసిసి చీఫ్ ప్రమాణ స్వీకారం'లో పాల్గొన్న బొల్లారం కాంగ్రెస్ నాయకులు





పటాన్చెరు: (శుభోదయం న్యూస్) : టి.పిసిసి అధ్యక్షుడి'గా మహేష్ కుమార్ గౌడ్ ప్రమాణస్వీకారం కార్యక్రమంలో బొల్లారం మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షుడు పి.జైపాల్ రెడ్డి ఆధ్వర్యంలో నాయకులు ఆదివారం నగరంలోని గాంధీభవన్'కు తరలి వెళ్లారు. మహేష్ కుమార్ గౌడ్ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తామని నాయకులు దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టి.పిసిసి మెంబర్ శ్రీనివాస్ రెడ్డి, కార్మిక నాయకుల పి.లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు వి.ప్రవీణ్ రెడ్డి, మున్సిపల్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ ఆధ్వర్యంలో గణనాథుడికి వి.వరప్రసాద్ రెడ్డి ప్రత్యేక పూజలు



పటాన్చెరు: (శుభోదయం న్యూస్) : గణేష్ నవరాత్రుల సందర్భంగా నగరంలోని బోరబండలో మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహాగణపతిని రాష్ట్ర కార్మిక నాయకులు



వి.వరప్రసాద్ రెడ్డి ఆదివారం ముఖ్య అతిథిగా హాజరై దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేడుకల్లో పాల్గొన్న వి.వరప్రసాద్ రెడ్డి'ని మాజీ ఎమ్మెల్సీ రాములు నాయక్ ఘనంగా సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. గణేశుడి కృపతో రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉండాలని, రాష్ట్రంలో సంక్షేమ ప్రజా పాలన కొనసాగుతుందని వరప్రసాద్ రెడ్డి సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బొల్లారం మున్సిపల్ నాయకులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ట్ ఆఫ్ లివింగ్ ఆధ్వర్యంలో రూ.18 లక్షల విలువైన 1000 కిట్లు పంపిణీ



రాష్ట్ర సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి శ్రీ కొలుసు పార్థసారథి తో కలసి పాల్గొన్న ఎమ్మెల్యే కృష్ణప్రసాదు .ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ రూరల్:(శుభోదయం న్యూస్ ):వరద బాధిత కుటుంబాలను ఆదుకుంటున్న స్వచ్ఛంద సంస్థలకు మైలవరం శాసనసభ్యులు శ్రీ వసంత వెంకట కృష్ణప్రసాదు గారు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.విజయవాడ రూరల్ మండలం గొల్లపూడి ఊర్మిళ నగర్ కరకట్ట, రామరాజ్యనగర్, రామరాజ్యనగర్ రైలు కట్ట ప్రాంతాల్లో ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ విస్తృతంగా



పర్యటించారు. తీవ్ర వరద ప్రభావిత ప్రాంతాల్లో నివాసం ఉంటున్న బాధిత కుటుంబాలకు ది ఆర్ట్ ఆఫ్ లివింగ్ సౌజన్యంతో దుస్తులతో కూడిన నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు.గొల్లపూడి రామరాజ్యనగర్ రైల్వే కరకట్ట ఏరియాలో నిత్యావసర వస్తువుల పంపిణీలో రాష్ట్ర సమాచార మరియు పౌర సంబంధాల శాఖ మంత్రి శ్రీ కొలుసు పార్థసారథి తో కలసి ఎమ్మెల్యే కృష్ణప్రసాదు పాల్గొన్నారు.మంత్రి పార్థసారథి మాట్లాడుతూ వరదల్లో జగన్మోహన్ రెడ్డి బురద రాజకీయాలు చేస్తున్నారన్నారు. వైసీపీ ప్రజల్లో పూర్తిగా మనుగడ కోల్పోయిందన్నారు. వరద బాధితులను ఆదుకోవడానికి సీఎం చంద్రబాబు ఎంతో కష్టపడ్డారని అన్నారు. ఇంతటి వరద ఉపద్రవం రావడానికి గత వైసీపీ ప్రభుత్వమే ప్రధాన కారణమన్నారు.ఎమ్మెల్యే కృష్ణప్రసాదు మాట్లాడుతూ బుడమేరు ఆధునికీకరణకు టీడీపీ ప్రభుత్వ హయాంలోనే పరిపాలన అనుమతులు ఇచ్చారన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో రూ.220 కోట్ల అంచనాలతో పనులకు శంకుస్థాపన చేస్తే రూ.23 కోట్ల పనులు పూర్తి కాగానే ఆధునికీకరణ పనులు నిలిపివేశారని అన్నారు. దీనివల్ల బుడమేరు వరద ఉపద్రవం అంతా మైలవరం నియోజకవర్గంతో పాటు బెజవాడపై పడిందన్నారు. వదరల కారణంగా మృతి చెందిన వారి కుటుంబాలకు కూడా 40 గంటల వ్యవధిలోనే ఆర్థిక సాయం అందజేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి అక్కల రామ్మోహనరావు (గాంధీ) , టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బొమ్మసాని సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.ఆంధ్రప్రదేశ్ 'ది ఆర్ట్ ఆఫ్ లివింగ్' సౌజన్యంతో వరద బాధితుల సహాయార్ధం ఇస్తున్న నిత్యావసర వస్తువులు.పంచదార, బొంబాయి రవ్వ, గోధుమ రవ్వ, గోధుమ పిండి, పెసర పప్పు, చింతపండు, తాలింపు దినుసులు, పసుపు, ఉప్పు, సన్ఫవర్ ఆయిల్, ఒంటి సబ్బు, అంట్ల సబ్బు, అగ్గిపెట్టెలు, టీ పొడీ, టూత్ పేస్ట్, మామిడికాయ పచ్చడి, బిస్కెట్ ప్యాకెట్స్ (పెద్దవి-2), శానిటరీ నాప్కిన్స్, జాకెట్, టవల్, బెడ్ షీట్లు.

## జింక దూరడంతో అదుపుతప్పిన ద్విచక్ర వాహనం



తనకల్లు, (శుభోదయం న్యూస్): తనకల్లు మండలంగద్దలబండ తండా కు చెందిన నరసింహులు నాయక్, తిమ్మమ్మ దంపతులు కూలీ పని ముగించుకొని ఇంటికి తిరుగు ప్రయాణంలో గందోడివారి పల్లి దగ్గర జింక దూరడంతో బైక్ అదుపు తప్పింది . ఈ క్రమం లో వారికి గాయాలు ఈ విషయాన్ని స్థానికులు వందేమాతరం టీమ్ దృష్టికి తీసుకుని వెళ్ళగా వారు వెంటనే స్పందించి వారిని తనకల్లు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించడం జరిగింది. ఆపద సమయంలో ఆదుకున్న వందేమాతరం టీం సభ్యులకు వారు కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా గణపతి నిమగ్నాలు



బుచ్చియ్య పేట, (శుభోదయం న్యూస్): మండలంలోని కరక, సీతయ్యపేట, చింతపాక, తురకలపూడి గ్రామాలలో గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆదివారం ఆయా గ్రామాలలో భారీగా అన్న సమారాధన కార్యక్రమాలు నిర్వహించారు. ఆయా గ్రామాల ప్రజల్లో గణనాథుని దర్శించుకున్న ముక్కలు చెల్లించుకున్నారు. సాయంత్రం భారీగా డిజె సౌండ్ల నేలవేశాలు తప్పుడు గుళ్ళు కోలాటాలతో అంగరంగ వైభవంగా గణనాథుని నిమగ్నాలు జరిగాయి. గ్రామాలలో ఆధ్యాత్మిక సభ వెలవెరిసింది.

# మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు



కనిగిరి ఆర్సి ఇంచార్జ్, (శుభోదయం న్యూస్): ప్రకాశం జిల్లాలో సిఎస్పురం మండలం ప్రసిద్ధిగాంచిన నారాయణస్వామి దేవస్థానంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు



సత్యనారాయణ శివప్రసాద్ ఆధ్వర్యంలో స్వామి వారికి మహా నివేదన,, వేదమంత్రాల నడుమున ఘనంగా నిర్వహించారు. నారాయణస్వామి మూలవిరాట్ కి, భూదేవి సమేత విష్ణు మూర్తుల ఉత్సవ విగ్రహాలకు, అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు భారీగా పాల్గొన్నారు.

# బాబు జగజ్జివన్ రామ్ విగ్రహ ఆవిష్కరణ



బాపట్ల పట్టణం, (శుభోదయం న్యూస్) సెప్టెంబర్ 15 : బాపట్ల జిల్లా బాపట్ల పార్లమెంట్ పరిధిలోని వేమూరు నియోజకవర్గం అమర్తలూరు గ్రామంలో జరిగిన ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడుసంఘ సంస్కర్త మరియు భారతవనికి విశేష సేవలందించిన మాజీ ఉప ప్రధాని స్వర్గీయ డా ఎఎ బాబు జగజ్జివన్ రామ్ గారి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొని ఆ మహనీయుని విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన లోక్ సభ ప్యానల్ స్పీకర్ మరియు బాపట్ల పార్లమెంట్ సభ్యులు శ్రీ తెన్నేటి కృష్ణ ప్రసాద్ గారు మరియు వేమూరు నియోజకవర్గం శాసన సభ్యులు శ్రీ నక్కా ఆనంద బాబు గారుఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున టీడీపీ జనసేన మరియు బీజేపీ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బంగారు పతకాన్నీ సాధించిన శ్రీ సాయి హై స్కూల్ విద్యార్థిని సువర్ణ



సిద్ధవటం, సెప్టెంబర్ 15, (శుభోదయం న్యూస్): సిద్ధవటం శ్రీ సాయి హై స్కూల్ విద్యార్తిని సువర్ణ వై యెస్ ఆర్ జిల్లా తైక్వాండో అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో మరియు టెంపుల్ స్పోర్ట్స్ అకాడమీ వారి సహకారంతో ఆదివారం కడప మునిసిపల్ ఇండోర్ స్టేడియం లో నిర్వహించిన రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలలో సిద్ధవటం శ్రీ సాయి హై స్కూల్ 9వ తరగతి విద్యార్తిని సువర్ణ (జ్యోతి గ్రామం) బంగారు పతకాన్ని సాధించినట్లు కరెస్పాండెంట్ పోలు వెంకటసుబ్బయ్య హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కరాటి మాస్టర్ కృష్ణ ఆధ్వర్యంలో శిక్షణ తీసుకున్నారని ఈ బహుమతులను తైక్వాండో జిల్లా అధ్యక్షులు విజయ భాస్కర్ , ఆర్గనైజర్ వంశీ కృష్ణ గారి చేతుల మీదుగా బంగారు పథకాన్నీ మా విద్యార్తిని అందుకున్నారని పోటీలలో పాల్గొన్న విద్యార్థులను ప్రిన్సిపల్ రేవతి దేవి మరియు పాఠశాల సిబ్బంది అభినందించామని అన్నారు పట్టుదల కృషి ఉంటే విద్యార్థులు ఎంతో ఉన్నతమైన స్థాయికి ఎదుగుతారని ఆయన అన్నారు విద్యార్థుల నైపుణ్యత వెలికి తీయడానికి ఎన్నో మార్గాలు ఉన్నాయని ఆయన అన్నారు.

# ఉప్పర పల్లెలో భూ బకాసురుడు

## పురాతన దేవాలయం కొల్లగొట్టిన వైనం



సిద్ధవటం, సెప్టెంబర్15, (శుభోదయం న్యూస్): సిద్ధవటం మండలం ఉప్పరపల్లి గ్రామపంచాయతీ పెద్దపల్లి రెవెన్యూ కడప చెన్నై రహదారి రైల్వే ట్రాక్ సమీపాన ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 936/%ూ% స్థలంలో దాదాపు లక్షల రూపాయలు విలువచేసే 10 సెంట్ల భూమి జెసిబి యంత్రముతో చదును చేసి అక్కడ



ఉన్న పురాతనమైన ఎల్లమ్మ గుడిని పిచ్చలవిడిగా ధ్వంసం చేశారు గతంలో రెవిన్యూ శాఖ వారు హెచ్చరిక బోర్డు కూడా కొల్లగొట్టారు మండల పరిధిలో ప్రభుత్వ భూమి ఎక్కడ ఖాళీగా ఉంటే అక్కడ భూ బకాసురులు ప్రత్యక్షమవుతున్నారు ఇంటి దొంగలు ఈశ్వరుడు కూడా పట్టలేనట్లుగా రెవిన్యూ శాఖలో పనిచేసే ఉద్యోగుల హస్తం లేనిదే ఇవన్నీ జరుగుతాయాఅంటూ ఆ ప్రాంతవాసులు గుసగుసలాడుతున్నారు వీఆర్వో ప్రభాకర్ రెడ్డి వివరణ కోరగా జెసిబి యంత్రాలతో పనిచేస్తుంటే కొంతమంది సమాచారం ఇచ్చారని ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం కాకుండా పనులు నిలుపుదల చేశామని ఎవరైనా కూడా ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం వేస్తే చర్యలు తప్పవని అన్నారు.

# కొండలు చెలగొట్టారు, మట్టిని సొమ్ము చేసుకున్నారు



సిద్ధవటం, సెప్టెంబర్15, (శుభోదయం న్యూస్): సిద్ధవటం మండలం మాధవరం 1,2,3, వార్డు స్మశానం వెళ్లే రహదారి సర్వే నెంబర్ 518 శాఖరాజు పల్లె రెవెన్యూ కొండ ప్రాంతంలో ప్రభుత్వ సెలవులు దృష్టిలో పెట్టుకొని గత వైసిపి ప్రభుత్వం లో ఉన్న ఒక చోట బోట వ్యక్తి కూటమి ప్రభుత్వం లోకి వచ్చి అప్పటి ప్రభుత్వంలో ఏ విధంగా కొండలు వాగులు ధ్వంసం చేశారో అదే రీతిలో ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చే విధంగా కొండలు వాగులు ధ్వంసం చేస్తూ మట్టి రవాణా చేసి సొమ్ము చేసుకుంటున్నారు కేవలం కొంతమంది వైసిపి నుండి కూటమి ప్రభుత్వం లోకి వచ్చి పచ్చ కండువా వేసుకుని తన వ్యాపారాలు సాగిస్తూ ప్రభుత్వానికి ప్రజల్లో పూర్తిగా వ్యతిరేకత వచ్చే విధంగా ఈ విధంగా ఖనిజ సంపద కొల్లగొడుతున్నాడు రాత్రి వేళలో జెసిబి యంత్రంతో ట్రాక్టర్లతో మట్టి మాఫియా విపరీతంగా జరుగుతుంది అని ఆ ప్రాంత వాసులు తెలియజేశారు కొండలు పగలగొట్టి భూమి చదును చేయడం వంటి కార్యక్రమాలు జోరుగా సాగుతున్నాయి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు అయితే ఇలాంటి కార్యక్రమాలు ఉండవని రాష్ట్ర ప్రజలు కూటమి వైపు మొగ్గు చూపారు ఇసుక మాఫియా మట్టి మాఫియా గత ప్రభుత్వంలో ఏ విధంగా జరిగిందో అదే రీతిలో కొంతమంది వైసిపి నుండి కూటమి ప్రభుత్వం లోకి జగనన్న జలగలు చేరి ప్రభుత్వంపై చెడ్డ పేరు వచ్చే విధంగా చేస్తున్నారని జోరుగా ప్రచారం జరుగుతుంది. మట్టి మాఫియా పై వీఆర్వో ప్రభాకర్ రెడ్డి వివరణ కోరగా మాధవరం ఉప్పరపల్లి ఒంటిమిట్ట పల్లె ప్రాంతాల్లో ఉన్న జెసిబి యజమానులను పిలిపించి స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేస్తామని ప్రభుత్వ ఖనిజ సంపద అడ్డగోలుగా తరలిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## భాజా భజంత్రీల మధ్య

# వరసిద్ధి వినాయకుడు నిమజ్జనానికి బయలుదేరిన వేళ



సిద్ధవటం, సెప్టెంబర్15, (శుభోదయం న్యూస్): మండల కేంద్రమైన సిద్దవటం గాండ్లపాలెంలో వినాయక చవితి వేడుకల్లో భాగంగా18 వ వార్షికోత్సవం వినాయక చవితి వేడుకలు ఆదివారంతో ముగిసాయి



తొమ్మిది రోజులు వివిధ రకాల పూజలు అందుకున్న వరసిద్ధి వినాయకుడు మేళ తాళాలతో గ్రామోత్సవం పురవీధిలో వైభవంగా జరిగింది నెల్లూరు జిల్లా కోలాటం శ్రీ వెంకటేశ్వర ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి స్వామి వారి లడ్డు వేలం పాటలో శ్రీరామ్ వెంకట కృష్ణయ్య కుటుంబీకులు 32 వేలకు లడ్డు ప్రసాదం దక్కించుకున్నారు ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ ట్రస్టు సభ్యుడు వినోద్ మాట్లాడుతూ వినాయక చవితి వేడుకల్లో భాగంగా సహకరించిన భక్తులకు గ్రామ ప్రజలకు ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు నిమజ్జనానికి వెళ్లేటప్పుడు పిల్లలు ఎవరు రాకుండా తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని ప్రతి సంవత్సరం ఇలాగే జరగాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జనసేన జెండాపై మూత్ర విసర్జన ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నాం

## దీనిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ అక్రమ కేసు పెట్టటానికి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం



నూజివీడు టౌన్ (శుభోదయం న్యూస్ ): ఆగిరిపల్లి లో జనసేన జెండాపై మూత్ర విసర్జన ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నము అని అయితే దీనిపై మూత్రం పోసిన అతనిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ అక్రమ కేసు పెట్టటానికి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాం అని జనసేన పార్టీ కృష్ణాజిల్లా అధికార ప్రతినిధి మరీదు .శివరామకృష్ణ , ఆగిరిపల్లి మండల అధ్యక్షులు జలసూత్రం. పవన్ కుమార్ అన్నారు. ఈరోజు నూజివీడు టౌన్ లోని ద్వారక థియేటర్ ఎదురుగా ఉన్న జనసేన పార్టీ కార్యాలయంలో నాలుగు మండలాల అధ్యక్షులు మరియు టౌన్ నాయకత్వంలో ఆధ్వర్యంలో పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో శివరామకృష్ణ మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి నాయకుడు బెజవాడ హర్ష మూత్ర విసర్జన చేస్తే సిసి కెమెరాలు ఉన్న రికార్డ్ ఆధారంగా జరిగిన దానిపై కేసు పెడితే అందరం హర్షించే వాళ్ళమని అన్నారు. కానీ అలా కాక పార్టీ విధానానికి వ్యతిరేకంగా ఘటన స్థలంలో లేని వ్యక్తిని తీసుకువచ్చి అక్రమ ఎస్సీ ఎస్టీ కేసు బనాయించడం తప్పు అని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఇలా అక్రమ కేసులు పెట్టడం వల్ల పార్టీ పరువు పోతుందని అన్నారు. గత వైఎస్ఆర్సిపి చేసిన తప్పిదాలకు మనకు తేడా ఉండదని అన్నారు.జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ గారు కక్ష సాధింపు చర్యలు ప్రతిపక్షంపై ఉండవని,అక్రమ కేసులు పెట్టబోమని చాలాసార్లు స్పష్టం చేసిన విషయం తెలిసిందే అన్నారు. దానికి అనుగుణంగానే కింద స్థాయిలో జనసైనికులు పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇలాంటి కేసులు తప్పు అని నేను చెప్తే నాకు కాల్ రికార్డింగ్ చేసి సోషల్ మీడియాలో నన్ను వైఎస్ఆర్సిపి కోవర్ట్ ఆని తప్పు చేసిన అతనికి కుమ్మక్కొస్తున్నానని కొంతమంది తాగుబోతులు తో కొందరు ఇక అల్లరి చేస్తే ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. ఈ అల్లర్ల వెనక ఎవరున్నారు అందరికీ తెలుసని ఒళ్ళు దగ్గర పెట్టుకొని పార్టీ నిర్మాణం కోసం అందర్నీ కలుపుకొని పనిచేయాలని సూచించారు. అగిరిపల్లి మండల పార్టీ అధ్యక్షుడు జలసూత్రం పవన్ మాట్లాడుతూ జరిగిన ఘటనను అందరూ ఖండిస్తున్నారని కానీ అక్రమ కేసు పెట్టడంతో పార్టీని అందరు విమర్శిస్తున్నారు అని తెలిపారు. మండల అధ్యక్షుడు అయిన నాక్కూడా ఈ ఘటన, ఈ కేసు కు సంబంధించి ఎటువంటి సమాచారం సమన్వయకర్త బర్మా ఫణిబాబు అందించకపోవడం ఏకపక్ష ధోరణికి ,నియంత ధోరణికి నిదర్శనం అని తెలిపారు. పార్టీ మండల అధ్యక్షులు ను పురుగును చూస్తున్నట్లు చూస్తున్నారు అందర్నీ కలుపుకొని పనిచేస్తే పార్టీ బలోపేతం అవుతుందని అన్నారు. నూజివీడు మండల అధ్యక్షుడు యర్రంశెట్టి రాము మాట్లాడుతూ వరద ముంపు గ్రామాల చెక్కుల పంపిణీ విషయంలో కూడా ఎవరికి సమాచారం ఇవ్వకపోక పార్టీ కార్యక్రమం అని వెళితే పదవుల్లో ఉన్న వాళ్ళని వేదిక మీద పడకుండా అవమానించారని అన్నారు. ఏ పదవిలేని వైఎస్ఆర్సిపికి గత ఎన్నికల్లో పనిచేసినటువంటి కోవర్టను వేదిక మీద ఎక్కించారని విమర్శించారు వాల మాటలు వింటూ వాలు ఏది చెబితే అది కుర్చోమంటే కూర్చుంటూ వారికి .వైసీపీ కోవర్ట్స్ కు పెద్ద పీట వేస్తూ పదవులు లో ఉన్నవాళ్లు అందరిని అవమణిస్తున్నారు వైసీపీ కోవర్ట్ గాలును సిగ్గు ఎగ్గూ లేకుండా వెనకేసుకు తిరుగుతున్నదని అన్నారు ముసునూరు మండల అధ్యక్షులు అబ్బూరి రవికిరణ్ మాట్లాడుతూ దళితులను మిగిలిన బీసీ కులాలను అందర్నీ కలుపుకొని పనిచేస్తే పార్టీ బలోపేతం అవుతుందని అలా కాక సమన్వయకర్త బర్మాఫణి బాబు తన కాపు వర్గాన్ని మాత్రమే వెంట వేసుకొని తిరిగితే పార్టీ బలహీనం పడుతుందని అన్నారు. మిగిలిన దళిత బీసీ వర్గాలు ను 2వ తరగతి నాయకులు గా చూస్తున్నారు చాట్రాయి మండల ఉపాధ్యక్షులు తుమ్మలపల్లి పాపారావు మాట్లాడుతూ ఒంటెద్దు పోకడ్ల వలన చాట్రాయి మండల అధ్యక్షుడు ఆరెల్లి .కృష్ణ రాజీనామా చేశారని తెలిపారు. అతను దళిత నాయకులు పార్టీని అన్నివిధాల మండలంలో బలోపేతం చేసారని అలాంటి ఆయను హింసించి మనోవేదనకు గురిచేసి రాజీనామా చేసేట్లు చేసాడు ఎవర్ని సంప్రదించకుండా పార్టీ కార్యాలయం ఓపెన్ చేశారని చాట్రాయిలో ఈయన ఓపెన్ చేసిన కార్యాలయం అద్దె కూడా కట్టలేక ఈరోజు మూతపడిందని అన్నారు.ఈపత్రికా విలేకర్ల కార్యక్రమంలో నూజివీడు మండల అధ్యక్షుడు యర్రంశెట్టి రాము ఆగిరిపల్లి మండల అధ్యక్షుడు జలసూత్రం పవన్ ముసునూరు మండల అధ్యక్షుడు అబ్బూరి రవి చాట్రాయి మండల ఉపా అధ్యక్షుడు తుమ్మలపల్లి పాపారావు నూజివీడు నియోజకవర్గ నాయకులు బండారు రాజు ముమ్మలనేని సునీల్ కుమార్ సిధార్థ నగర్ కోటి శివ రేగుంట నాయకులు ఎలీషా తోటపల్లి గ్రామ నాయకులు ప్రవీణ్ కుమార్ ప్రేమ్ నియోజకవర్గ వీర మహిళలు రామిశెట్టి తేజస్విని రంగు ధనలక్ష్మి కారుముడి చంద్ర కొనకళ్ల జగదీష్ న్యాగొండనపల్లి గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కదిరి డిఎస్పీగా శివనారాయణ స్వామి



తనకల్లు, ( శుభోదయం న్యూస్): కదిరి డిఎస్పీగా జె. శివనారాయణ స్వామిని నియమించారు. ఈ మేరకు ఆదివారం రాష్ట్ర డిజిపి ద్వారక తిరుమల రావు ఉత్తర్వులు జారీ చేశారు. కదిరికి బదిలీ అయిన ఈయన కర్నూలు జిల్లాలో ఎసిబి డిఎస్పి గా పని చేశారు. కదిరి డిఎస్పీగా ఉన్న ఎం. శ్రీలత ను తిరుపతి మహిళా పిఎస్ డిఎస్పీగా నియమించారు.

## నూతన ఆర్టీసీ బస్సులను

# ప్రారంభించిన కనిగిరి ఎమ్మెల్యే ఉగ్ర



కనిగిరి ఆర్సి ఇంచార్జ్, (శుభోదయం న్యూస్):కనిగిరి ఆర్టీసీ ప్రాంగణంలో 11 నూతన ఆర్టీసీ బస్సు లను కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ



కాలం చెల్లిన బస్సులను తీసివేసి వాటి స్థానంలో ఆదివారం ఉదయం 11 బస్సులను జెండా ఊపి ప్రారంభించారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల నిలిపివేసిన పామూరు టు రేణిమడుగు బస్ సర్వీసును నూతనంగా ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు,టిడిపి నాయకులు పాల్గొన్నారు.



## మీలాద్ ఉన్ నబీ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే ఉగ్ర

కనిగిరి ఆర్సి ఇంచార్జ్, (శుభోదయం న్యూస్): కనిగిరి శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి ముస్లిం సోదరులకు మీలాద్ ఉన్ - నబి శుభాకాంక్షలు తెలిపారు. ఈద్ మీలాద్ ఉన్ నబీ (ప్రవక్త పుట్టినరోజు) పర్వదినం వేడుకలను అందరూ సంతోషంగా జరుపుకోవాలన్నారు. ప్రవక్త సూచించిన సన్మార్గం ఆచరణీయమని కొనియాడారు. అల్లా కృపతో సర్వమానవళి సుఖసంతోషాలతో విరజిల్లాలని ఆకాంక్షించారు.

## నిద్రపోతున్న పరవాడ రెవెన్యూ సిబ్బంది....



విశాఖ ఉమ్మడి జిల్లా బ్యూరో( శుభోదయం న్యూస్ ):అనకాపల్లి జిల్లా పరవాడ మండల కేంద్రమైన .పరవాడ గ్రామంలో .సర్వే నెంబర్. 1.లో సర్వజ్ఞ స్కూల్ పరిసర ప్రాంతంలో .జోరుగా సాగుతున్న అక్రమ నిర్మాణం పట్టించుకోలేని .రెవెన్యూ సిబ్బంది .పరవాడ గ్రామానికి చెందిన ప్రజా ప్రతినిధి అండతో జరుగుతున్న అక్రమ నిర్మాణం .నిర్మాణదారుడు రెండు మూడు ఇల్లు ఉన్న సరే ఖాళీగా ఉన్న ప్లేస్ ను ఆక్రమించుకొని కన్స్ట్రక్షన్ చేస్తున్నాడు .ఎందుకంటే రెవెన్యూ బోర్డులు లేకపోవడం వల్ల అక్రమ నిర్మాణాలు



ఎక్కువ అవుతున్నాయి కన్నెత్తి అయిన చూడలేని పరవాడ రెవెన్యూ .రెవెన్యూ అధికారి లేకపోవడంతో .రెవెన్యూ సిబ్బంది నిద్రపోతున్నారు .చూసి చూడనట్టుగా వ్యవహారింపు .ఇటు చూస్తే పరవాడ .అక్రమ నిర్మాణాలు పాల్పడుతున్నాయి .అటువైపు చూస్తే .యధావిధిగా అక్రమ షెడ్లు .నిర్మాణం చేపడుతున్నారు .ఫేక్ డాక్యుమెంటేషన్ .ఇస్తున్నారని .సమాచారం వెలుగులోకి వస్తుంది .గట్టిగా మాట్లాడితే ముడుపులు ఇస్రేస్తున్నారు కొంతమంది పత్రిక మేమే పెద్ద విలేకరులమని భారీగా వసూలు చేస్తున్నారు .ప్రభుత్వం మారిన తీరు మాత్రం మారలేదు అంటున్న ప్రజా సంఘాలు.

## గుడ్లూరు ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన వై.వెంకట్రావు




కందుకూరు ఆర్సీ ఇంచార్జ్, (శుభోదయం న్యూస్):గుడ్లూరు నూతన ఎస్సైగా వై వెంకట్రావు ఆదివారం బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడ్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి ఒక్కరు లా అండ్ ఆర్డర్ పాటించాలని ఎవరైనా సరే అసాంఘిక కార్యక్రమాలు పేకాట, జోదం, కోడిపందాలు, గంజాయి తదితర చట్ట వ్యతిరేకమైన ఎలాంటి కార్యక్రమాలు చేపట్టిన వారి పట్ల కఠినంగా వ్యవహరించి చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. గుడ్లూరు లో ట్రాఫిక్ సమస్య ఎక్కువగా ఉన్నందున ప్రతి షాప్ యజమాని సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకొని ట్రాఫిక్ విషయంలో పోలీసులతో సహకరించాలని అన్నారు. డ్రైవింగ్ విషయంలో కూడా ప్రభుత్వం చాలా కఠినంగా వ్యవహరిస్తుందని డ్రైవింగ్ చిన్న పిల్లల చేత తల్లిదండ్రులు డ్రైవింగ్ చేపిస్తే తల్లిదండ్రుల మీద చర్యలు తీసుకోబడుతుందనీ అన్నారు. త్రిబుల్ రైడర్ పొల్యూషన్ సౌండ్ చేసిన చట్టపరమైన తీసుకుతుంటామని అన్నారు. గుడ్లూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రజలు కూడా ఏదైనా సమస్య ఉంటే నేరుగా నా దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఎవరైనా గుర్తు తెలియని వ్యక్తులు మీ ప్రాంతంలో సంచరించినచో మాకు వెంటనే తెలియచేయాలని ఎలాంటి సమస్యలను సరే నా దృష్టికి వస్తే నేను ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యలు పరిష్కరిస్తామని అన్నారు.

## ఫీల్ గుడ్ హెూమ్స్ లో వైభవం గా గణేష్ నిమజ్జనం



హైదరాబాద్, (శుభోదయం న్యూస్): గత 9 రోజుల నుంచి ప్రత్యేక పూజలు ఆందుకున్న గణనాధుడుకు, వాళ్ళ అమ్మనైనా గంగాదేవి కి రంగ రెడ్డి జిల్లాలో ప్రముఖ గేటెడ్ కమ్యూనిటీ ఫీల్ గుడ్ హెూమ్స్ నివాసస్తులు ఘనంగా పంపించారు.ఈ సందర్భంగా అన్నదానం కార్యక్రమం జరిగింది. మరియు నివాసస్తుడు సి బి ఐ టి లో పనిచేస్తున్న ప్రొఫెసర్ జి లక్ష్మయ్య మాట్లాడుతూ గణేశుడి విగ్రహ నిమజ్జనం యొక్క ప్రాముఖ్యత ఏమిటంటే, వినాయకుని పూజ పూర్తయిన తర్వాత, నీటిలో నిమజ్జనం చేయబడి, జీవిత-జననం మరియు మరణం యొక్క చక్రానికి ప్రతీక. నిమజ్జనం ఈ ప్రపంచంలోని ప్రతిదీ తాత్కాలికమే అనే సందేశాన్ని కూడా తెలియజేస్తుంది మరియు పరమాత్మతో కలిసిపోవాలనే సందేశాన్ని మనం అర్థం చేసుకోవాలి.

## వేణుగోపాల స్వామి యూత్ ఆధ్వర్యంలో అన్న ప్రసాదం కార్యక్రమం చేపట్టారు



రేగొండ, (శుభోదయం న్యూస్): రేగొండ మండలం గడిపల్లి గ్రామంలో గణపతి నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని వేణుగోపాల స్వామి యూత్ ఆధ్వర్యం లో మహా అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించారు.



భక్తులు గణపతి స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన అన్న ప్రసాదాలను భక్తులకు అందజేశారుఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి కృపా కటాక్షలతో ప్రతి ఒక్కరూ సుఖ,సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ గణపతి స్వామిని వేడుకున్నట్లు తెలిపారు.గణపతి భక్తులు నిమజ్జన సమయం ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పలు జాగ్రత్తలు వహించాలి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వేణుగోపాల స్వామి యూత్ సభ్యులు సామల తిరుపతి వెంకటరెడ్డి, సందీప్, జనార్ధన్, రామకృష్ణ, మధుకర్, రోహిత్, లింగారెడ్డి, రవీందర్ రెడ్డి, ముత్యం, నరేందర్, సురేందర్ భక్తులు పాల్గొన్నారు.

## ఏపీ ప్రభుత్వం సంచలన నిర్ణయం.. రివర్స్ టెండరింగ్ విధానం రద్దు

ఏపీలోని కూటమి ప్రభుత్వం మరో సంచలన నిర్ణయం తీసుకుంది. వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు తీసుకువచ్చిన రివర్స్ టెండరింగ్ విధానాన్ని రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.వైసీపీ ప్రభుత్వం కమీషన్ల కోసమే రివర్స్ టెండరింగ్ విధానాన్ని తీసుకు వచ్చింది గాని ఆచరణలో ఒక్క పని కూడ పూర్తి చేయలేదని.. అందుకే రివర్స్ టెండరింగ్ విధానాన్ని రద్దు చేస్తున్నట్టు తెలిపింది.

దీంతో తిరగి పాత టెండరింగ్ విధానం అమల్లోకి వచ్చింది. దీనిపై పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

## కోహ్లీ నా కెప్టెన్సీలో ఆడాడు!
### తేజస్వీ యాదవ్ ఆసక్తికర వ్యాఖ్యలు



న్యూఢిల్లీ, సెప్టెంబర్ 15 : ఒకప్పుడు నేనూ క్రికెట్ ఆటగాడ్నే, దేశవాళీ క్రికెట్‌లో నా కెప్టెన్సీలో విరాట్ కోహ్లి ఆడాడు..అంటూ ఆర్జేడీ నాయకుడు తేజస్వీ యాదవ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'ప్రస్తుతం ఇండియా క్రికెట్ జట్టులో చాలామంది.. ఒకప్పుడు నా బ్యాచ్‌మెట్స్' అని 'ఎక్స్'లో ఆయన చేసిన పోస్ట్ వైరల్ అయ్యింది. 'ఢిల్లీ తరపున నా సారథ్యంలో విరాట్ కోహ్లీ ఆడాడు.కొంతకాలం విరాట్, నేను కలిసి ఆడాం. గాయాల కారణంగా క్రికెట్ నుంచి వైదొలగాల్సి వచ్చింది' అని 'ఎక్స్' పోస్ట్‌లో వివరించారు. 2009లో ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌తో తేజస్వీ క్రికెట్ కెరీర్ ఆరంభమైంది. ఐపీఎల్ 2008 సీజన్‌కు 'ఢిల్లీ డేర్‌డెవిల్స్' తేజస్వీతో ఒప్పందం కుదుర్చుకున్న సంగతి చాలామందికి తెలియదు. అయితే తేజస్వీ యాదవ్ 2008 నుంచి 2012 వరకు ఒక్క గేమ్ ఆడకుండా కేవలం డ్రెస్సింగ్ రూమ్‌కు పరిమితమయ్యాడు.

## భయం వల్ల సమ్మతించిన మహిళతో సంబంధం అత్యాచారమే
### అలహాబాద్ హైకోర్టు తీర్పు



ప్రయాగ్‌రాజ్ : పురుషునితో లైంగిక సంబంధానికి మహిళ అంగీకరించినప్పటికీ, అటువంటి అంగీకారానికి కారణం ఆమె భయపడటం లేదా తప్పుడు తలంపు అయినట్లయితే, ఆ లైంగిక సంబంధం అత్యాచారమే అవుతుందని అలహాబాద్ హైకోర్టు చెప్పింది.పెండ్లి చేసుకుంటాననే సాకుతో అత్యాచారానికి పాల్పడినట్లు తనపై నమోదైన కేసును రద్దు చేయాలని కోరుతూ రాఘవ్ కుమార్ దాఖలు చేసిన పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. ఈ కేసు 2018 డిసెంబరులో ఆగ్రా జిల్లాలో నమోదైంది. పోలీసులు దాఖలు చేసిన ఛార్జిషీటుపై ఆగ్రా జిల్లా, సెషన్స్ జడ్జి కోర్టులో విచారణ జరుగుతున్నది. రాఘవ్ కుమార్ మొదట బాధితురాలిని స్పృహలేకుండా చేసి, శారీరక సంబంధం పెట్టుకున్నాడని, ఆ తర్వాత పెండ్లి చేసుకుంటానని చెప్తూ ఆమెను అనేకసార్లు శారీరకంగా దోచుకున్నాడని ఈ ఛార్జిషీటులో ఆరోపించారు. రాఘవ్ తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ, వీరిద్దరూ సివిల్ సర్వీసెస్ పరీక్షల కోసం శిక్షణ పొందుతున్నారని, చాలా కాలం నుంచి పరస్పర సమ్మతితో శారీరక సంబంధం కొనసాగిస్తున్నారని చెప్పారు.ఇది ఐపీసీ సెక్షన్ 376 క్రిందకు వచ్చే అత్యాచార నేరం కాదని వాదించారు. ప్రభుత్వ న్యాయవాది వాదనలు వినిపిస్తూ, వీరిరువురి మధ్య సంబంధం మోసపూరితంగా ప్రారంభమైందని తెలిపారు. రాఘవ్ బలవంతం చేశాడని చెప్పారు. బాధితురాలి సమ్మతి లేదన్నారు. హైకోర్టు ఈ నెల 10న తీర్పు చెప్తూ, రాఘవ్ ప్రారంభంలో మోసపూరితంగా, భయపెట్టి సంబంధం పెట్టుకున్నాడని, ఇది ఐపీసీ సెక్షన్ 376 పరిధిలోకి వచ్చే నేరం అవుతుందని స్పష్టం చేసింది. తదనంతర కాలంలో పెండ్లి చేసుకుంటాననే హామీతో ఇరువురి మధ్య పరస్పర సమ్మతితో సంబంధం ఏర్పడినట్లు కనిపించినప్పటికీ, రాఘవ్ భయపెట్టడం వల్ల అటువంటి సమ్మతిని తెలిపినట్లుగా చెప్తున్నారని వివరించింది. ఈ నేపథ్యంలో ఈ కేసును రద్దు చేయాలనే పిటిషన్‌ను డిస్మిస్ చేసింది.

# పోటాపోటీగా 'సెప్టెంబరు 17'!

పబ్లిక్ గార్డెన్స్‌లో 'తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం'


రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహణ

అమిత్‌షా సహా నలుగురు కేంద్ర మంత్రులకు ఆహ్వానం

పరేడ్ గ్రౌండ్‌లో 'తెలంగాణ విమోచన దినోత్సవం'

కేంద్ర సర్కారు వేడుకలు.. సీఎం రేవంత్‌కు పిలుపు

పేరు మార్పు సబబు కాదు.. నేను రాలేను: కిషన్‌రెడ్డి



హైదరాబాద్/న్యూఢిల్లీ, హైదరాబాద్ సంస్థానం స్వతంత్ర భారతదేశంలో విలీనమైన 'సెప్టెంబరు 17' వేడుకల అంశం మరోసారి రాజకీయ పార్టీల మధ్య వివాదాన్ని రగిలించింది. ఇప్పటికే ఒక్కో పార్టీ ఒక్కో పేరుతో ఈ వేడుకలు నిర్వహిస్తుండగా.. తాజాగా రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం దీనికి 'తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం'గా పేరు పెట్టడంతోపాటు కేంద్ర మంత్రులను కూడా ఆహ్వానించింది. మరోవైపు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం 'తెలంగాణ విమోచన దినోత్సవం'గా నిర్వహిస్తూ.. సీఎం రేవంత్‌రెడ్డిని ఈ కార్యక్రమానికి ఆహ్వానించింది. దీంతో కాంగ్రెస్, బీజేపీ పోటాపోటీగా చేపట్టిన ఈ కార్యక్రమాలు చర్చనీయాంశంగా మారాయి.తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తొలిసారి సెప్టెంబరు 17 కార్యక్రమం జరుగుతుండడంతో రేవంత్ సర్కారు దీనిని ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. తెలంగాణ ప్రజా పాలన దినోత్సవం పేరిట నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్‌లో వేడుకలు నిర్వహించాలని నిర్ణయించింది. ఈ వేడుకలకు హాజరు కావాలంటూ కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా, సాంస్కృతికశాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌తోపాటు రాష్ట్రం నుంచి కేంద్ర కేబినెట్‌లో ప్రాతినిధ్యం వహిస్తున్న కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లను కూడా సీఎం రేవంత్‌రెడ్డి ఆహ్వానించారు. ఈ మేరకు వారికి ముఖ్యమంత్రి ప్రత్యేకంగా లేఖలు రాశారు.ఇదిలా ఉండగా.. సెప్టెంబరు 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా అధికారికంగా నిర్వహిస్తున్న కేంద్ర ప్రభుత్వం వరుసగా మూడో సంవత్సరం కూడా పరేడ్ గ్రౌండ్ వేదికగా వేడుకలకు సిద్ధమైంది. కేంద్ర సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ కార్యక్రమానికి కేంద్ర సాంస్కృతికశాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్, బొగ్గు, గనులశాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి, హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారు. ఈ వేడుకలకు సీఎం రేవంత్‌రెడ్డిని కూడా ఆహ్వానించినట్లు బీజేపీ పార్లమెంటరీ బోర్డు సభ్యుడు కె.లక్ష్మణ్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి విస్మరిస్తే.. తెలంగాణ సమాజం ఆయనను క్షమించదన్నారు.

### పేరు మార్పు సబబు కాదు: కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబరు 17ను అత్యంత ప్రాధాన్యం కలిగిన రోజుగా గుర్తించి కార్యక్రమాన్ని నిర్వహించాలనుకోవడం సంతోషకరమంటూనే.. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ విమోచన దినోత్సవంగా నిర్వహిస్తున్న పేరును మార్చడం సబబు కాదన్నారు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి. ఈ మేరకు సీఎంకు ఆయన లేఖ రాశారు. "ప్రతిపాదిత 'ప్రజాపాలన దినోత్సవాని'కి ఆహ్వానించినందుకు మీకు ధన్యవాదాలు. కానీ, నిజాం నవాబు ప్రైవేటు సైన్యమైన రజాకార్ల కిరాతక పాలన నుంచి హైదరాబాద్ సంస్థానం స్వాతంత్ర్యం పొందేందుకు.. ఏళ్ల తరబడి పోరాడిన విధానం, రజాకార్ల హింసకు వేలమంది ప్రాణాలు కోల్పోయిన సంగతి.. ఈ గడ్డపై పుట్టిన బిడ్డగా మీకు తెలుసు.వారందరి వీరోచిత పోరాటం, త్యాగాలను స్మరించుకుంటూ.. ప్రస్తుత తరానికి మన పెద్దల ధైర్య సాహసాలను తెలియజేసి జాతీయ భావన కల్పించాల్సిన అవసరం ఉంది. ఇంతటి స్ఫూర్తిదాయకమైన రోజు, వేలాది మంది త్యాగాల ఫలితమైన విమోచన దినోత్సవానికి పేరు మార్చడం.. వాస్తవ చరిత్ర నుంచి ప్రజల దృష్టిని మరల్చడమేనని అర్థమవుతోంది. ఇది సంతుష్టీకరణ రాజకీయాలను ప్రోత్సహించినట్లవుతుంది" అని లేఖలో కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఘనమైన తెలంగాణ చరిత్రను ప్రజల స్మృతిపథం నుంచి తుడిచివేసేందుకు జరుగుతున్న ప్రయత్నంలో తాను భాగస్వామిని కాలేనని తెలిపారు.సమీప భవిష్యత్తులోనైనా వాస్తవాలను అర్థం చేసుకుని.. సెప్టెంబరు 17ను తెలంగాణ విమోచనం దినోత్సవంగా గుర్తిస్తారని విశ్వసిస్తున్నట్లు పేర్కొన్నారు. కాగా, ఒవైసీ సోదరులకు భయపడే కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ విమోచన దినోత్సవాన్ని నిర్వహించడం లేదని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి ఆరోపించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఇలాగే వ్యవహరించిందన్నారు ప్రజాపాలన దినోత్సవం పేరుతో కాకుండా తెలంగాణ విమోచన దినోత్సవంగా సెప్టెంబరు 17ను నిర్వహించాలంటూ సీఎం రేవంత్‌రెడ్డికి ఆయన లేఖ రాశారు.

